నమస్తే తెలంగాణ
సంగారెడ్డి
I | హైదరాబాద్, గురువారం 20 మార్చి 2025 | SANGAREDDY

బెజ్జంకిలో కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

రసమయి ఇంటిపై దాడికి యత్నం

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల దాడిని భగ్నం చేసిన పోలీసులు

- ఎల్వోసీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల్లో అవినీతిని భయపెట్టిన మాజీ ఎమ్మెల్యే
- సాగునీళ్లు ఇవ్వాలని పోరాడడంతో కడుపుమంట
- ఎమ్మెల్యే తీరును ఖండించిన మాజీ ఎమ్మెల్యే రసమయి
- దాడికి ప్రయత్నిస్తే సహించబోమని హెచ్చరిక

గృహ నిర్బంధంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మాజీ ఎమ్మెల్యే గృహ నిర్బంధం

కాంగ్రెస్ నాయకులు కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని పోలీసులు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను గృహ నిర్బంధంలో ఉంచారు. ఆయన ఇంటి చుట్టూ పెద్దఎత్తున పోలీసులను మోహరించి రోడ్డు వెంట వెళ్లే వారిపై నిఘా ఉంచారు. ఏ కొంచె అనుమానం వచ్చినా పూర్తి వివరాలు సేకరించి పంపించారు. బీఆర్ఎస్ నాయకులను సైతం రసమయి బాలకిషన్ ఇంటికి వెళ్లకుండా ఎక్కడిక్కడ కట్టడి చేశారు. గుండారం పోలీసుల వలయంలోకి వెళ్లింది.

బెజ్జంకి, మార్చి 19: ఎల్వోసీ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల్లో కాంగ్రెస్ నాయకులు చేసిన గోల్‌మాల్‌ను ప్రజల ముందు పెట్టి, ఎండిన పంటలకు సాగునీళ్లు ఇవ్వాలని రైతుల పక్షాన పోరాడుతున్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఇంటిపై బుధవారం కుట్రపూరి తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడికి ప్రయత్నించారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయన అనుచరుల అరాచకాలు, అవినీతిని ఎప్పటికప్పుడు రసమయి బాలకిషన్ ఎండ గడుతూ ప్రజలకు వెన్నుదన్నుగా నిలుస్తు న్నారు. దీనిని జీర్ణించుకోని కాంగ్రెస్ ఈ ఘట నకు కుట్ర చేసిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే ఇంటిపై దాడికి పిలుపునివ్వడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. ఏసీపీ మధు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పోలీసులను మోహరించి కాంగ్రెస్ నాయకుల కుట్రలను భగ్నం చేశారు.

బెజ్జంకిలో హైడ్రామా..

కాంగ్రెస్ నాయకుల పిలుపు మేరకు నాయ కులు, కార్యకర్తలు మండల కేంద్రానికి చేరు కుని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి, అనంతరం మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకెళ్లే ప్రయత్నం చేశారు. పోలీసులు కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తర లించారు. దీంతో బెజ్జంకిలో ఉద్రిక్తత పరిస్థి తులు నెలకొన్నాయి.

దాడి ప్రయత్నాన్ని ఖండించిన మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ శ్రేణులు..

కాంగ్రెస్ నాయకుల తీరును మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. అనంతరం రస మయి బాలకిషన్ మాట్లాడుతూ.. సీఎంఆర్ ఎఫ్ చెక్కుల స్వాహా వెనుక ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ హస్తం ఉందని, విషయం బయట పడుతుందనే భయంతోనే ఆయన ఈ కుట్రకు తెరలేపారని ఆరోపిం చారు. ప్రజల గొంతుకగా ఉన్న మాజీ ఎమ్మె ల్యేలపై దాడికి కాంగ్రెస్ ప్రయత్నస్తే సహించ బోమని, ఇది పిరికిపంద చర్యగా భావిస్తామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసి, ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నా మని, కాంగ్రెసోళ్లు పోలీసులతో మాపై ఎన్ని కేసులు పెట్టించినా, కాంగ్రెస్ గుండాలకు, రౌడీలకు, తాటకు చప్పుళ్లకు భయపడే పరి స్థితి లేదన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనా రాయణ చిల్లర వ్యవహారాలు మానుకోవాలని హితవు పలికారు. కవ్వంపల్లి నువ్వు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గొంతుకగా ఎప్పటికీ ప్రశ్నిస్తూనే పోరాడుతానని రసమయి బాల్‌కిషన్ పేర్కొన్నారు. పెద్దలింగాపూర్‌లో రైతులు, మహిళలు సాగునీళ్ల కోసం ధర్నా చేస్తుంటే ఎమ్మెల్యే మాత్రం రంగునీళ్లు చల్లు కుంటూ వేడుకలు చేసుకున్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అసమర్థత వల్ల నేడు నియో జకవర్గంలో వందల ఎకరాల్లో పొలాలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుండారంలో వరి పంటలు ఎండకుండా కాపాడడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని, కాలువకు మరమ్మతులు చేయిస్తే గుండా రంలో ఈరోజు పంటలు ఎండే పరిస్థితి వచ్చేది కాదన్నారు. రైతుల పక్షాన పోరాడు తున్న తనపై నీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొట్టి దాడి చేయించాలని చూస్తే ఊరుకో బోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ కార్యక ర్తలు తలుచుకుంటే నీ పరిస్థితి ఏంటో... ఊహించుకోవాలన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడిన తీరును నియోజకవర్గ ప్రజలు అస హ్యించుకుంటున్నారని, నీ ప్రవర్తను ప్రజలు ఛీదరించుకునారని రసమయి విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదలి కవ్వంపల్లి కమీషన్ల ఎమ్మెల్యేగా మారాడని ఆరోపిం చారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అక్రమాల చిట్టాను కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జికి పంపించి నట్లు తెలిపారు. దాడికి ప్రయత్నించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మండల కేంద్రంలో ఎమ్మెల్యే భోజనాలు ఏర్పాటు చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే రస మయి బాల్‌కిషన్ పేర్కొన్నారు.

అసెంబ్లీలో బడ్జెట్ ప్రతులను చదువుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

ప్రజలను వంచించే బడ్జెట్..

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 19: నమ్మి కాంగ్రెస్‌కు ఓటేసిన పాపానికి ప్రజలను వంచించేలా ఉంది బడ్జెట్. సీఎం రేవంత్ రెడ్డి అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. మహాలక్ష్మి కింద మహిళలకు ఇస్తామన్న రూ.2500 గురించి బడ్జెట్‌లో నిధుల ఊసేలేదు. అందాల పోటీ లకు మాత్రం రూ. 250 కోట్లు కేటాయిం చారు. వ్యవసాయ కూలీలకు బడ్జెట్ కేటా యించక పోవడం బాధాకరం. రైతులకు ఇచ్చిన హామీలకు రూ. 42వేల కోట్లు అవ సరం. కానీ, ఎక్కడా బడ్జెట్‌లో ఆ మేర నిధులు పెట్టకపోవడం చూస్తే మరోసారి రైతు లను మోసం చేయబోతున్నారని అర్థమవుతు న్నది. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల ప్రస్తావనే లేకపోవడం ఆవేదనకు గురిచేసింది. సంగారెడ్డి వరకు మెట్రో విస్తరణ డిమాండ్‌ను ప్రభుత్వం విస్మరించింది.

– చింతా ప్రభాకర్, సంగారెడ్డి ఎమ్మెల్యే



నిధుల కేటాయింపులో జిల్లాను విస్మరించిన మంత్రి భట్టి విక్రమార్క

నిమ్జ్, సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల ఊసే లేదు

సంగారెడ్డి వరకు మెట్రో విస్తరణపై ప్రస్తావన లేదు..

ఏడుపాయల ఆలయ అభివృద్ధి, టూరిజం సర్క్యూట్ ప్రాజెక్టుకు కేటాయింపులు లేవు

అటకెక్కిన కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయక సాగర్ టూరిజం ప్రాజెక్టు సర్క్యూట్

కాళేశ్వరం కాలువలు, రోడ్లు, సమీకృత మార్కెట్ల పనులు పూర్తయ్యేనా

కాంగ్రెస్ పాలనలో 135 మంది రైతుల ఆత్మహత్య

బాధిత రైతు కుటుంబాలకు భరోసా ఇవ్వని ప్రభుత్వం

రిక్తహస్తం

రాష్ట్ర బడ్జెట్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాకు తీవ్ర అన్యాయం

సిద్దిపేట, మార్చి 19(నమస్తే తెలంగాణ ప్రతినిధి): రాష్ట్ర బడ్జెట్ మెతుకుసీమ ప్రజలను నిరాశకు గురిచే సింది. బడ్జెట్‌లో జిల్లాకు ప్రత్యేక కేటాయింపులు చేస్తారని ఆశగా ఎదురుచూసిన ప్రజలను ప్రభుత్వం నీరుగార్చింది. రాష్ట్రంలోనే అత్యధిక రైతు ఆత్మహ త్యలు ఉమ్మడి మెదక్ జిల్లాలో చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో రైతులకు చేయూత కరువై మెదక్ జిల్లాలో 75 మందికి పైగా, సిద్దిపేట జిల్లాల్లో 35, సంగారెడ్డి జిల్లాలో 25, మొత్తంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో 135 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ప్రభుత్వం భరోసా ఇవ్వలేక పోయింది. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులతో పాటు ఇతర పెండింగ్ పనులు పూర్తి చేయడానికి నిధులు కేటాయించలేదు. రాష్ట్ర శాసనసభలో బుధవారం 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క బడ్జె ట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ జిల్లా రైతులు, యువత, మహిళలు, బడుగు, బలహీన వర్గాల ప్రజ లతో పాటు ఉద్యోగ వర్గాలను నిరాశకు గురిచేసింది.

మెతుకుసీమపై సర్కారు శీతకన్ను...

ఉమ్మడి మెదక్ జిల్లాపై ప్రభుత్వం కక్షకట్టినట్లుగా వ్యవహరిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు జిల్లా ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది. వరాల జల్లు కురిపించింది. అధికారంలోకి వచ్చాక వాటి అమలును మరిచింది. సంగారెడ్డి జిల్లాలోని నిమ్జ్ ప్రాజెక్టుకు ఎలాంటి కేటాయింపులు చేయలేదు. దీంతో ఈ ప్రాజెక్టు భూసేకరణ దశలోనే ఆగిపో యింది. పరిశ్రమలు ఏర్పాటు కావడం లేదు. దీంతో జహీరాబాద్ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధికి నోచుకోవడం లేదు. యువతకు ఉపాధి అవకాశాలు లభించడం లేదు. నిమ్జ్ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఈ బడ్జెట్‌ను చూస్తే తెలుస్తుంది. గోదావరి జలాలు తెచ్చి సంగారెడ్డి జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్ సంగమే శ్వర, బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టులకు శంకుస్థా పన చేశారు. లక్షలాది ఎకరాలకు సాగునీరందించేం దుకు రూపకల్పన చేసిన సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మ రించింది. ఈ ప్రాజెక్టులను పూర్తిచేయడం గురించి పట్టించుకోవడం లేదు. ఈ ఎత్తిపోతల పూర్తికి నిధులు కేటాయించలేదు. మెదక్ జిల్లాలోని ఏడుపా యల వనదుర్గా ఆలయ అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించింది. దీంతో పాటు టూరిజం సర్క్యూట్ అభివృద్ధి ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. వీటికి కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జె ట్‌లో పైసా నిధులు కేటాయించలేదు. ఈ ప్రాజెక్టు లను ఆపేసింది. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలో అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయి. రోడ్లు, కాలువలు, సమీకృత మార్కెట్లు తదితర వాటి పూర్తికి ఎలాంటి నిధులు కేటాయించలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద మెదక్, సిద్దిపేట జిల్లాల్లో కాల్వల ఆధునీకరణ, పెండింగ్ కాల్వల పనుల పూర్తికి నిధులు కేటాయించలేదు. రంగనాయక సాగర్, కొండ పోచమ్మ, మల్లన్నసాగర్ రిజర్వాయ ర్‌ను టూరిజం సర్క్యూట్ ప్రాజెక్టుకు ఎలాంటి నిధులు కేటాయించలేదు. గౌరవెల్లి ప్రాజెక్టు, తపా స్‌పల్లి రిజర్వాయర్లను ప్రభుత్వం విస్మరించడంతో ఆయకట్టు రైతులకు తిప్పలు తప్పేలా లేవు. మియా పూర్ నుంచి పటాన్‌చెరు వరకు మెట్రో పనులకు సంబంధించి ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయ లేదు. సంగారెడ్డి వరకు మెట్రో ఏర్పాటు చేయాలనే ప్రజల డిమాండ్ గురించి బడ్జెట్‌లో ప్రభుత్వం ఎలాంటి ప్రస్తావన తేలేదు. ఏ విధంగా చూసినా ఈ బడ్జెట్ జిల్లా ప్రజలకు సంతృప్తికరంగా లేదని చెప్పవచ్చు.

ఆశాజనకంగా లేని బడ్జెట్..

నర్సాపూర్, మార్చి 19: బడ్జెట్‌లో కొత్తదనం ఏమీ లేదు. ఆరు గ్యారెం టీల ఊసే బడ్జెట్‌లో లేకుండా పోయింది. మహాలక్ష్మి పథకం అమ లుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా మహిళలను ప్రభుత్వం మోసం చేసింది. రూ.4 వేల పెన్షన్, మహిళలకు స్కూటీలు బడ్జెట్‌లో లేనే లేదు. రైతుభరోసాకు నిధులు తక్కువగా పెట్టి ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. రైతు రుణ మాఫీ గత బడ్జెట్‌లో రూ.31 వేల కోట్లు చేస్తా మని చెప్పి ఇప్పుడు రూ.21వేల కోట్లు మాత్రమే చేసి చేతులు దులుపుకొన్నారు. అది కూడా అందరికీ మాఫీ కాలేదు. అన్నిరంగాల్లో ప్రభుత్వం విఫలమైంది. సన్న వడ్లకు బోనస్ డబ్బులు చివరిలో కొంత మందికి మాత్రమే ఇచ్చారు. ప్రభుత్వ నిర్వాకంతో రేషన్ దుకాణాల్లో బియ్యం కొరత ఏర్పడింది. ప్రతినెలా 1వ తేదీలోపు రావాల్సిన బియ్యం నెల మధ్యలో వస్తున్నాయి. దీంతో పేదలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు రూ.11 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే అవి కాస్తా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో పెట్టారు. రాజీవ్ యువ వికాసం పథకం పారదర్శకంగా అమలు చేయాలి. బడ్జెట్ ఆశాజనకంగా లేదు.

– సునీతాలక్ష్మారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే

మా ప్రాంతానికి తీవ్ర అన్యాయం..

జహీరాబాద్, మార్చి 19: సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథ కాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం అన్యాయం. కాంగ్రెస్ ప్రభుత్వం సంగారెడ్డి జిల్లా రైతులకు అన్యాయం చేస్తున్నది. సంగమే శ్వర ఎత్తిపోతల పథకంతో జహీరాబాద్ నియోజకవర్గంలోని జహీరా బాద్, న్యాల్‌కల్, ఝరాసంగం, కోహీర్, మొగు డంపల్లి మండలాల పరిధిలోని 115 గ్రామా ల్లోని 1,03,259 ఎకరాలకు సాగు నీరందిం చేందుకు లక్ష్యంగా పెట్టుకుని బీఆర్ఎస్ హయాంలో భూమి పూజ చేశాం. మునిపల్లి మండలంలోని చిన్నచల్మెడలో పంపుహౌస్ కోసం భూమి పూజ చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంగమేశ్వర ఎత్తిపోతల పథ కాన్ని అడ్డుకుంటున్నది. వెనుకబడిన ప్రాంతంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తున్నది. అనేకసార్లు దీనిపై అసెంబ్లీలో విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. జహీరాబాద్ ప్రాంత నిరుద్యోగు లకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు పరిశ్రమల ఏర్పాటు కోసం భూసేకరణ చేపడుతున్న నిమ్జ్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించలేదు. ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నది.

– కొనింటి మాణిక్‌రావు,జహీరాబాద్ ఎమ్మెల్యే

పేరుగొప్ప ఊరుదిబ్బ..

సిద్దిపేట, మార్చి 19: రాష్ట్ర బడ్జెట్ పేరుగొప్ప ఊరు దిబ్బలా ఉంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు సంబంధించి బడ్జెట్‌లో ప్రస్తా వించలేదు. బడ్జెట్‌లో రైతులకు ప్రయోజనం చేకూర్చే అంశా లకు ప్రస్తావన లేదు. సాగునీటి రంగానికి కేవలం రూ.23 వేల కోట్లు కేటాయించి చేతులు దులుపుకొన్నారు. రైతులు, పేదలు, మహిళలకు ప్రయోజనం చేకూర్చేలా బడ్జెట్ లేదు. నిరుద్యోగ భృతికి కేటాయింపులు చేయలేదు. ఆసరా పెన్షన్ల పెంపు ఊసులేదు. మహిళలకు పావలా వడ్డీ విషయంలో ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు కేటాయింపులకు పొంత నలేదు. మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయల కేటాయింపులు బడ్జెట్‌లో లేవు. బడ్జెట్ ప్రజలను మోసపూరితమైన మాటలతో మభ్యపెట్టేలా ఉంది.

– వేలేటి రోజా రాధాకృష్ణశర్మ, సిద్దిపేట మాజీ జడ్పీ చైర్‌పర్సన్

మోసపూరిత బడ్జెట్ ఇది..

వట్‌పల్లి: మోసం చేయడమే కాంగ్రెస్ నైజంగా ఉంది. వాస్తవ పరిస్థితులకు భిన్నంగా బడ్జెట్ ఉంది. కాంగ్రెస్ సర్కారు హామీలను, సంక్షే మాన్ని తుంగలో తొక్కింది. అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చింది. తీరా గద్దె నెక్కాక మోసం చేస్తున్నది. సంగమేశ్వర, బసవే శ్వర ప్రాజెక్టులకు మొండిచేయి చూపి సంగారెడ్డి జిల్లాకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసింది. దీనికి మంత్రి దామోదర రాజనర్సింహ సమాధానం చెప్పాలి. ప్రభుత్వం సంగారెడ్డి జిల్లాపై కక్ష సాధిస్తున్నది. నిధుల కేటాయింపుల్లో జిల్లాకు తీరని అన్యాయం చేస్తున్నది.

– చంటి క్రాంతికిరణ్, అందోల్ మాజీ ఎమ్మెల్యే

హామీలు విస్మరించిన కాంగ్రెస్

మెదక్, మార్చి 19(నమస్తే తెలంగాణ): 'నది దాటే వరకు ఓడ మల్లయ్య.. నది దాటి నంక బోడ మల్లయ్య' అనే చందంగా కాంగ్రెస్ పరిస్థితి ఉంది. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి అందులో ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయ కుండా కాంగ్రెస్ మోసం చేస్తు న్నది. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నది. ప్రభుత్వ అస మర్థతను ఈ బడ్జెట్ చాటి చెప్పింది. నిధుల కేటాయిం పులో ఉమ్మడి మెదక్ జిల్లాకు రేవంత్ సర్కారు అన్యాయం చేస్తున్నది. – శేరి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ

గ్యారెంటీలను అటకెక్కించారు..

నారాయణఖేడ్, మార్చి 19: రాష్ట్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే ఎన్ని కల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను అటకెక్కించినట్లు స్పష్టమవు తుంది. నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2,500, రూ.4వేల పింఛన్, తులం బంగారం తదితర పథకాలకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు జరగలేదు. ఇక నీటిపారుదల శాఖకు పెద్దగా నిధులు కేటాయించలేదు. బసవేశ్వర ఎత్తిపోతల పథకం, నల్లవాగు ప్రాజెక్టు, కాళేశ్వరం–19ఏ ప్యాకేజీలకు బడ్జెట్‌లో నిధులివ్వలేదు. ఇది అసంబద్ధమైన రీతిలో అనాలోచితంగా రూపొందించిన బడ్జెట్.

–ఎం.భూపాల్‌రెడ్డి, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే

అంకెల గారడీలా..

గజ్వేల్, మార్చి19: అంకెల గారడీలా బడ్జెట్ ఉంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసేలా కనిపించడం లేదు. ఎన్నికల ముందు ప్రజ లకు అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చిన తర్వాత మొండిచేయి చూపిం చింది. – మాదాసు శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్, గజ్వేల్

పేదలను విస్మరించిన ప్రభుత్వం..

సిద్దిపేట,మార్చి 19: రైతులు, మహిళలు, ఆటో వాలాలు, కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించింది. కులవృత్తుల వారికి చేయూత ఇవ్వడానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయ లేదు. కల్యాణలక్ష్మికి అదనంగా ఇస్తామన్న తులం బంగారం హామీని అమలు చేయడం లేదు. ఈ బడ్జెట్ ప్రగతి నిరోధకంగా ఉంది. ఏ ఒక్క వర్గం సంతృప్తిగా లేదు.

–పాల సాయిరాం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిద్దిపేట

కాంగ్రెస్ పాలనలో దోపిడీ

గజ్వేల్‌లో మీడియాతో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

- గజ్వేల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 19: కాంగ్రెస్ పాలనలో దోపిడీ పర్వం కొనసాగుతున్నదని గజ్వేల్ బీఆ ర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపిం చారు. బుధవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ అంకెల గారెడీ తప్పా ప్రజలకు ఉపయోగపడేలా లేదన్నారు. రాష్ట్రాన్ని దివాళా తీసేలా ఉందని, హామీలను నెరవేర్చడానికి ఈ బడ్జెట్‌లో సరైన కేటాయిం పులు లేవని ఆయన విమర్శించారు. రుణ మాఫీ, రైతుభరోసా, కౌలు రైతులకు భరోసా, మహిళలకు మహాలక్ష్మి, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం, కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం, రైతు కూలీలకు ఆర్థికసాయం, నిరుద్యోగ భృతిపై ఎక్కడా స్పష్టత లేకుండా బడ్జెట్ కేటాయింపులు చేశారన్నారు. పెన్షన్ల కోసం గ్రామాల్లో ఎదురుచూస్తున్నారని, ఈ బడ్జెట్ ఎవరి కోసమని ఆయన ప్రశ్నించారు. రూ.6వేల కోట్లతో కాంగ్రెస్ కార్యకర్తల జేబు లు నింపేందుకు ఒక్కొక్కరికి రూ.4లక్షలు రుణం ఇచ్చేందుకు బడ్జెట్‌లో నిధులు కేటా యించిందని, రాష్ట్రాన్ని రాబంధులా దోచు కునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలు చోటుకుంటుంటే సీఎం రేవంత్‌రెడ్డికి పట్టడం లేదన్నారు. నీరందక లక్షల ఎకరాల్లో వరిపంట ఎండిపోతున్నదని, కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లు వేస్తే రాష్ట్రాన్ని 50 ఏండ్ల వెనక్కి తీసుకెళ్లారని, మళ్లీ తెలంగాణలో ఎనకటి రోజుల వచ్చాయని విమర్శించారు. అసెంబ్లీలో సీఎం మాటలు ప్రజలు తలదిం చుకునేలా ఉన్నాయని పేర్కొన్నారు. సమావే శంలో నాయకులు రాజమౌళి, బొల్లారం ఎల్లయ్య, మల్లేశం, నవాజ్‌మీరా, విరాసత్ అలీ, గుంటుకు రాజు, శ్రీనివాస్‌రెడ్డి, జకీయొ ద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రికి రైతు జేఏసీ విజ్ఞప్తి

ఢిల్లీలో కేంద్ర మంత్రి భూపేంద్రయాదవ్‌కు వినతి పత్రాన్ని ఇస్తున్న గుమ్మడిదల రైతు జేఏసీ నాయకులు

గుమ్మడిదల, మార్చి19: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పం చాయతీ పరిధిలోని ప్యారానగర్ అటవీ ప్రాంతంలో జీహెచ్ఎంసీ డంపింగ్ యా ర్డును వెంటనే రద్దు చేయాలని గుమ్మడిదల రైతు జేఏసీ నాయకులు ఢిల్లీలో కేంద్ర అటవీ శాఖ మంత్రి భూపేంద్రయాదవ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. గుమ్మ డిదల రైతు జేఏసీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, సదానందరెడ్డి,మద్దుల బాల్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, జోగినాథ్‌గుప్తా కలిసి కేంద్ర మంత్రికి సమస్యలు చెప్పారు.

బీజేపోళ్లు నిధులు తెచ్చి మాట్లాడాలి

- బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్‌లో ఫిర్యాదు చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు

గజ్వేల్, మార్చి 19: బీజేపీ నాయకులకు సోయి ఉంటే ప్రధాని నరేంద్రమోదీ, సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి గజ్వేల్ అభివృద్ధికి నిధులు తీసుకు రావాలని ఎఫ్‌డీసీ చైర్మన్, బీఆ ర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గజ్వే ల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన అల్లరిమూకలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యాంపు కార్యాలయం గేట్లు, తాళాలు పగలగొట్టి కేసీఆర్‌పై అసభ్య పదజాలంతో మాట్లాడిన వారిపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. పదేండ్లలో గజ్వేల్ రూపురేఖలు మార్చి అన్నిరంగాల్లో అభివృ ద్ధిలో గజ్వేల్‌ను కేసీఆర్ అగ్రభాగాన నిలిపారని గుర్తుచేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఎడ్యుకే షన్ హబ్, కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, రింగ్‌రోడ్డు, గజ్వే ల్‌కు రైలు తీసుకొచ్చారన్నారు. కేసీఆర్ వ్యవ సాయ క్షేత్రాలపై దాడి చేస్తామంటున్న వారు రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికా రంలో ఉందని, దమ్ముంటే అక్కడ పోరాడి రూ.10వేల కోట్లు తీసుకొచ్చి గజ్వేల్ అభివృ ద్ధిలో భాగస్వాములు కావాలని హితవు పలి కారు. మల్లన్నసాగర్ ముంపు గ్రామాల బాధి తుల పక్షాన వారం క్రితం ఆర్డీవోకు వినతి పత్రం అందజేసి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరామని, లేనిపక్షంలో శ్రీరామనవమి తరువాత ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపడుతామని, సమస్య పరిష్కారం కానిచో సచివాలయం ముట్టడిస్తా మని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ముంపు గ్రామాల ప్రజలకు రూ.1200 కోట్లు కేటాయిం చిందని, మిగిలిన ప్యాకేజీలు తదితర వాటి కోసం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ. 100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతిప క్షంలో ఉన్నప్పుడు ఏటిగడ్డకిష్టాపూర్‌లో దీక్ష చేసిన రేవంత్‌రెడ్డికి, సోయి ఉంటే ముంపు గ్రామాలకు నిధులు కేటాయించాలన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వానికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న ప్రభు త్వాన్ని ప్రశ్నించాలి తప్పా ప్రతిపక్షంలో ఉన్న వారిపై మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఎంపీగా గెలిచిన రఘునందన్‌రావు ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏ ఒక్క అభివృద్ధి పనికి నిధులు కేటా యించలేదని, గజ్వేల్‌కు ఏమి నిధులిచ్చారో చెప్పాలని బీజేపీ నాయకులను వంటేరు ప్రతా ప్‌రెడ్డి ప్రశ్నించారు. నరేంద్రమోదీ అధికారం లోకి వచ్చిన తరువాత 12 ఏండ్ల కాలంలో రూ.114లక్షల కోట్లు అప్పులు చేశారని, గజ్వే ల్‌లో ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పా లని ప్రశ్నించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, మాజీ జడ్పీటీసీలు బొల్లారం ఎల్లయ్య, మల్లేశం, పట్టణ పార్టీ అధ్య క్షుడు నవాజ్‌మీరా, నాయకులు విరాసత్ అలీ, గుంటుకు రాజు, శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, జకీయొద్దీన్, రవీందర్, దేవేందర్, గోపాల్‌రెడ్డి, మెట్టయ్య, శ్రీధర్, ఆర్‌కే శ్రీను, స్వామిచారి, శ్రీనివాస్‌రెడ్డి, చందు, వెంకటయ్య, దయానం ద్‌రెడ్డి, అహ్మద్ పాల్గొన్నారు.